అన్యాయంగా నా భర్తను అరెస్టు చేశారు

- వెంటనే విడుదల చేయాలి

- లేనిపక్షంలో నేను నా పిల్లలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటాం

- బాధితుని భార్య జ్యోతి ఆందోళన

మాచర్ల, మార్చి 25 (ప్రభ న్యూస్) : అన్యాయంగా అరెస్టు చేశారని కుటుంబ సభ్యులు ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు. శుక్రవారం మాచర్ల పట్టణానికి చెందిన బత్తుల గురవయ్య అనే వ్యక్తిని సినిమా కి పోయి వస్తుంటే ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లారని అతని భార్య జ్యోతి తల్లి కనకం మరియు కుటుంబ సభ్యులు ఎక్సైజ్ స్టేషన్ ముందు ఆందోళన చేశారు. అతని భార్య జ్యోతి మాట్లాడుతూ నా భర్తను అన్యాయంగా అరెస్టు చేశారని వెంటనే అతన్ని వదలకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఏ తప్పు చేయని నా భర్తపై పి.డి యాక్ట్ నమోదు చేస్తామని ఎక్సైజ్ పోలీసులు నా భర్తను తీసుకెళ్లారని ఆమె రోదిస్తుంది. మేము గతంలో నా తెలంగాణ మద్యం నాటు సారా అమ్మింది వాస్తవమేనని ప్రస్తుతం మేము అమ్మడం లేదని ఆపేసి కూడా సంవత్సరం పైన అవుతుందని అయినా గాని లంచం ఇవ్వాలని వేధిస్తూ నా భర్తను అన్యాయంగా తీసుకెళ్లారని ఆమె ఆవేదన వ్యక్తంచేసింది. మాచర్ల పట్టణంలో రూపు వే కాలనీ, వినాయకుని గుట్ట, ఎరుకల కాలనీ, నెహ్రూ నగర్, పాతూరు, ఇలా పలుచోట్ల తెలంగాణ మద్యం విచ్చల విడిగా అమ్ముతుంటే వాళ్లని పట్టుకోకుండా నా భర్తను అన్యాయంగా అరెస్టు చేసి తీసుకెళ్లడం ఎక్సైజ్ పోలీసులకు ఇది న్యాయమేనా అని ఆమె రోదిస్తుంది. నా భర్తను విడుదల చేయకపోతే నేను నా పిల్లలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని ఆమె పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేసింది.

ఎక్సైజ్‌స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న బత్తుల గురవయ్య కుటుంబ సభ్యులు

కోడి పందెల స్థావరాలపై దాడి

26 మంది అరెస్టు

ఈపూరు, మార్చి25 (ప్రభ న్యూస్) : మండలంలోని కూచన పల్లి గ్రామ సమీపాన గల రిజర్వు ఫారెస్టులో గురువారం రాత్రి కోడిపందెలు నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బంది తో దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు ఈపూరు ఎస్సై విప్పర్ల వెంకట్రావు శుక్రవారం తెలిపారు. ఈ దాడులలో కోడి పందాలకు తీసుకు వచ్చిన 3 పుంజులను, కోడి పందెలు నిర్వహిస్తున్న 26 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారి నుండి 22 ద్విచక్ర వాహనాలు, రూ.36838ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

అరెస్టు అయిన కోడిపందెంరాయుళ్లు

పాలాల్లో గర్భస్త శిశువు

నకరికల్లు, మార్చి 25 (ప్రభ న్యూస్) : మానవత్వం మం ట కలిసిన వేళ అప్పుడే పుట్టిన గర్భస్త శిశువును ఓ కన్న తల్లి పాలాల్లోకి విసిరి వేసింది. మండల కేంద్రమైన నకరికల్లు కస్తూ ర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఆరేసిన బట్టలను తీసుకోవడానికి వెళ్ళగా పసికందు ఏడుపు వినబడటం తో సమాచారాన్ని ప్రిన్సిపాల్ లక్ష్మికి చేరవేశారు. లక్ష్మి పోలీసులకు విషయం తెలుపగా వారు సంఘటనా స్థలానికి చేరుకొని శిశువును 108 వాహనంలో నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సంబంధిత సమాచారాన్ని ఎస్ఐ సురేష్ ఫైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్‌కు అందజేశారు.

యువకుడి మృతి

చిలకలూరిపేట, మార్చి 25 (ప్రభన్యూస్) : బైపాస్ రోడ్డు విస్తరణ పనులు నిర్వహించే ప్రైవేటు నిర్మాణసంస్థలో విధులు నిర్వహించే యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం బొప్పుడి గ్రామానికి చెందిన షేక్ షాజహాన్ (20) జాతీయ రోడ్డు విస్తరణ నిర్మాణ సంస్థలో సూపర్‌వైజర్‌గా పని చేస్తుంటాడు. రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా మెరక మట్టి వేస్తున్న ట్రిప్పర్ లారీ వెనుకగా రావటంతో ప్రమాదంలో మృతి చెందాడు. తండ్రి ఖాసిం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువతి అదృశ్యం

పిడుగురాళ్ల, మార్చి 25 (ప్రభ న్యూస్) : పట్టణంలో నివాసించే పెల్లూరి లక్ష్మి బుధవారం ఉదయం 6 గంటల సమయంలో లెనిన్ నగర్ ఏరియాలో పీకలు, చిక్కు వెంట్రుకల వ్యాపారానికి వెళ్లి తిరిగి రాలే దని, సదరు మహిళ గురించి సమాచారం తెలిసిన వాళ్ళు పిడుగురాళ్ల పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని పట్టణ సీఐ మధుసూదన రావు తెలిపారు. సంప్రదించాల్సిన నెంబర్లు: 9440796236, 08649 252333

పురపరిపాలనా శాఖ
దాచేపల్లి నగర పంచాయతీ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

సుమారు రూ. 13.58 లక్షల విలువ గల 4 నెం.పనులకు, మునిసిపల్ సాధారణ నిధుల నుండి పనులు చేపట్టుటకు టెండర్ ఐ.డి.నెంబర్స్ 489434, 490486, 490520, 490503 తేది. 25-03-2022న టెండర్ ఆహ్వానించడమైనది. పూర్తి వివరములు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నందు చూడగలరు. టెండర్ దాఖలు చేయుటకు చివరి తేది. 29-03-2022

మునిసిపల్ కమీషనరు
దాచేపల్లి నగర పంచాయతీ

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన షేక్ కాలేషా, S/o. మస్తాన్, సంగడిగుంట, గుంటూరు 1వ వారికి షెడ్యూలు-1 ఆస్తిని ది.01-03-1992న షేక్ అబ్దుల్ ఖాదర్ గారి కుమారుడు అబ్దుల్ షుకూర్ గారి నుండి కొనుగోలుచేసి ఒక అన్ రిజిస్టర్డ్ విక్రయ స్వాధీన అగ్రిమెంటు ద్వారా సంక్ర మించిన ఆస్తిని సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్నారు. 2వ క్షయింటు అయిన షేక్ అల్లాభక్షు జబీనా బేగం గారు షెడ్యూలు 2వ దాఖళా ఆస్తిని ది.16-04-2014న షేక్ రజాక్ గారి కుమారుడు షేక్ ఆరిఫ్ నుండి కొనుగోలుచేసి ఒక అన్ రిజిస్టర్డ్ విక్రయ స్వాధీన అగ్రిమెంటు ద్వారా కొనుగోలుచేసిన ఆస్తులను వారి వారి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ ఉండి ఆస్తులగూర్చి రిజిస్ట్రారు ఆఫీసులో కుటుంబసభ్యుల మధ్య ఏర్పరచుకున్న అవగాహన రీత్యా ది.22-03-2022న డాక్యుమెంట్ రైటర్‌ను సంప్రదించి వారికి జిరాక్స్ కాపీలు ఇచ్చి వచ్చు క్రమములో ఒరిజినల్ దస్తావేజులు మరియు రూ.5000/- నగదు వున్న చేతి సంచి ఎక్కడో మరచిపోయి వచ్చినారని గమనించి సదరు సంచిగురించి వెతకగా దొరకని కారణముగా సదరు సంచిలోని ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన క్రిందితెలిపిన అడ్రస్‌కు అందజేయగలరని మాక్షయింటు ప్రార్థించుచున్నారు. అదే క్రమములో సదరు దస్తావేజులను ఇతరులు దుర్వినియోగంచేసి వాటిపై అన్యాక్రాంతములు మరియు లావాదేవీలు చేయు ప్రమాదము వున్న కారణంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా. మాక్షయింట్లు సదరు ఆస్తులపై ఎట్టి లావాదేవీలు, అన్యాక్రాంతముచేయలేదు. కావున ఇతరులు ఎవరైనా చట్టవ్యతిరేకముగా పోయిన దస్తావేజులను దుర్వినియోగము చేసిన చట్టరీత్యా శిక్షార్హులు. సదరు అన్యాక్రాంతములు గానీ, లావాదేవీలు గానీ మాక్షయింట్లను బంధింపజాలవు.

షెడ్యూలు: అయిటం నెం.1: గుంటూరు నుండి బుడంపాడుకు వెళ్ళేరోడ్డుకు ప్రక్కనగల ముస్లిమ్ కాలేజ్ ఎదురుగా వున్న హుస్సేన్ నగర్ నందలి అసిస్మెంట్ నెం.27911, డోర్.నెం.19-7-16 గల ఆస్తి మింజుమలె ఉత్తరదిశ చ.గ. 125లు స్థలమునకు **హద్దులు. తూర్పు:**షేక్ ఫిరోజ్ ఆస్తి హద్దు, అ.21-3లు, **దక్షిణం:** అబ్దుల్ షుకూర్ గారి మిగతా ఆస్తి, అ.52లు, **పడమర:** రోడ్డు హద్దు, అ.21-3లు, **ఉత్తరం:** షేక్. అలేషద్ గారి ఆస్తి, అ.54లు.

అయిటం-2: గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి.ఏరియా, పాత గుంటూరు, సుద్దపల్లి డొంక బావాజి మఠంనకు ఉత్తరపు ప్రక్కనగల జున్ను సాహిద్ నగర్ నందు మున్సిపల్ అసిస్మెంట్ నెం.22304/99, డోర్.నెం. 17-1-96, కరెంటు యస్.సి.నెం.85296గల చ.గ.47లు స్థలము అందలి రేకుల ఇంటికి **హద్దులు. తూర్పు:**షేక్. అస్లామ్‌గారి ఆస్తి, అ.26లు, **దక్షిణం:** దర్గాగల ఇసుక బజారు, అ.23లు, **పడమర:** యస్.బి. సైదా గారి ఆస్తి, అ.10-1/2లు, **ఉత్తరం:** యస్.బి. సైదా గారి ఆస్తి, అ.7-1/2లు.**తిరిగి పడమర :**యస్.బి. సైదా గారి ఆస్తి,అ.10లు, **తిరిగి ఉత్తరం:** సాధిక్ గారి ఆస్తి, అ.15.1/2లు.

యస్. రామకృష్ణ, యన్. వరప్రసాద్, అడ్వకేట్స్
4/14 బ్రాడీపేట, గుంటూరు. సెల్: 9848885068

బహిరంగ ప్రకటన

నాక్షయింటు అయిన గుంటూరుసిటీ, ఆర్.అగ్రహారం కావురస్తురాలు నిశ్చంకరరావు నరశింహారావు గారి భార్య లక్ష్మీకుమారి గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్షయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ది.27-02-1996న విక్రయ దస్తావేజు నెం.1421/1996 గా యస్.ఆర్.ఓ. గుంటూరు ద్వారా కొనుగోలుచేసి సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్న ఆస్తికి చెందిన పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజును ది.23-03-2022న నల్లపాడు లోని బంధువులకు డాక్యుమెంటును చూపించడానికి వెళ్ళి అక్కడ పని ముగిసిన తరువాత తిరిగి ఇంటికి వచ్చు క్రమంలో నల్లాపాడులోని జిరాక్స్ సెంటర్ వద్ద జిరాక్స్ తీయించుకొనుటకు చూసుకొనగా సదరు పై తెలిపిన విక్రయ ద.నెం.1421/1996గల ఒరిజినల్ దస్తావేజు కనిపించలేదు. సదరు దస్తావేజు విషయమై ఆ చట్టుప్రక్కల నేటి వరకు ఎంత వెతికినసూ దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల ఈదిగువ చిరునామాలో అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు గాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు,లావాదేవీలు జరిపిననూ నా క్షయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

షెడ్యూలు: గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి. ఏరియాలోచేరిన ఆర్.అగ్రహారం తాలూకు (సంపత్ నగర్) పాతవార్డు నెం.16, కొత్త వార్డు నెం.22, బ్లాక్ నెం.11, సమీప డోర్.నెం.25-18-75/1, టి.యస్.నెం.668, విస్తీర్ణం. 2-11326చ.అ.లు మింజుమలె చ.గ.336లలో ఉత్తరపు దిశన చ.గ.116లు నివేశనా స్థలమునకు **హద్దులు. తూర్పు:**అ.30లు వెడల్పుగల రోడ్డు, అ.18లు, **దక్షిణం:** సవరం సాంబశివరావుగారి స్థలం హద్దు, అ.60లు, **పడమర:** అద్దా అంకమ్మ వగైరా స్థలం హద్దు అ.17లు, **ఉత్తరం:** డిటో వారి స్థలము హద్దు, అ.60లు.

NALLAKA VENKATA VENU, Advocate
8/1 Arundelpet, Guntur. Cell:9949140978

kotak® కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 27, బికెసి, సి27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబాయి- 400051.
శాఖా కార్యాలయం: # 29-4-19, 1వ అంతస్తు, రహిమాన్ పార్క్, వాటర్ ట్యాంక్ ఎదుట, కోదండరామిరెడ్డి వీధి, గవర్నర్ పేట, విజయవాడ

వేలం కమ్ అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిచే చేపట్టబడిన స్వాధీనతను అనుసరించి రుణగ్రహీత అనగా **1) మెస్సర్స్ ఆర్‌విఎన్ ఎంటర్‌ప్రైజెస్,** డి.నెం.11-4-154/2 & 3, యశోదా కాంప్లెక్స్, 4వ లైన్, రాజా గార్డెన్, గుంటూరు-522 001. **2) శ్రీ బమ్మ సురేష్ కుమార్,** ఫ్లాట్ నెం.201, సాహితీ రెసిడెన్సీ, 5/2, ఏటి అగ్రహారం,గుంటూరు-522 004, **3) శ్రీమతి బి.అంబిక,** ఫ్లాట్ నెం.201, సాహితీ రెసిడెన్సీ, 5/2, ఏటి అగ్రహారం,గుంటూరు-522004 నుండి చెల్లింపు మరియు/లేదా పరిష్కారమయ్యే తేదీ వరకు వర్తించే విధముగా తదుపరి వడ్డీ, అయిన అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, ఛార్జీలు మొదలగు వాటితో కలిపి **08-09-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.52,36,103.10 పైసలు (యాభై రెండు లక్షల ముప్పై ఆరు వేల నూట మూడు రూపాయలు మరియు పది పైసలు మాత్రమే)** రాబట్టుట కొరకు దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన"** స్థిరాస్తుల యొక్క వేలం ద్వారా అమ్మకం కొరకు సీలు వేసిన కవర్లో దిగువ సంతకందారునిచే ప్రతిపాదనలు కోరబడినవి.

హామీ గల ఆస్తి యొక్క వివరం	రిజర్వు ధర	ఇఎండి మొత్తం
డి.నెం.26-31-98, 5వ లైన్, ఏటి అగ్రహారం, నల్లపాడు, గుంటూరు వద్ద అపార్ట్‌మెంట్‌నకు చెందిన కార్ పార్కింగ్, కప్‌బోర్డులు, విద్యుత్ & నీటి (మున్సిపల్ & బోరు) మరియు అన్ని కామన్, ఉమ్మడి మరియు అనుభోగ హక్కులు మొదలగువాటితోపాటు రెండవ అంతస్తులో విస్తీర్ణం 936 చ.అ.లు కలిగి "సాహితీ రెసిడెన్సీ" లో నెం.201 కలిగిన నివాస ఫ్లాట్ పూర్తిగా పార్ట్ మరియు పార్కింగ్ మరియు **సరిహద్దులు : ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్ - మొత్తం స్థలము ఏరియా 944.44 చ.గ.లు లేదా 789.64 చ.మీ.లలో అవిభాజ్య మరియు పేర్కొనబడని వాటా 33 చ.గ.లు లేదా 27.59 చ.మీ.లు మరియు **సరిహద్దులు : ఉత్తరం:** కె.శ్రీరాములు యొక్క ఆస్తి, **దక్షిణం :** 30" వెడల్పు రోడ్డు, **తూర్పు :** మాచిరాజు మహలక్ష్మమ్మ యొక్క ఆస్తి, **పడమర :** ఏలూరి పార్థసారధి యొక్క ఆస్తి.	**రూ 22,10,000/-** (ఇరవై రెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)	**రూ 2,21,000/-** (రెండు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు మాత్రమే) (అనగా రిజర్వు ధర యొక్క 10%)

దిగువ సంతకందారు **11.04.2022న ఉ॥11.30గం॥ల నుండి మ॥3.30గం॥ల** మధ్య ఆసక్తి గల కొనుగోలుదారులకు అతని ప్రతినిధి/ ఏజెంట్ ద్వారా సదరు ఆస్తులను పరిశీలించుకొనుటకు ఏర్పాట్లు చేసినారు. దిగువ సంతకందారు అతని పూర్తి విచక్షణ మేరకు మరియు ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి అభ్యర్థనపై బ్యాంక్ యొక్క పనివేళలలో ఏదేని ఇతర పనిరోజులలో ఆసక్తి గల కొనుగోలుదారులకు అతని ప్రతినిధి/ఏజెంట్ ద్వారా సదరు ఆస్తులు పరిశీలనకు ఏర్పాటు చేయగలరు.

కవర్‌పై **మెస్సర్స్ ఆర్‌విఎన్ ఎంటర్‌ప్రైజెస్ (బమ్మ సురేష్ కుమార్)** యొక్క విషయంలో ఆస్తి కొనుగోలు కొరకు అని పేర్కొంటూ సీలు వేసిన బిడ్డు పంపాలి. "అధీకృత అధికారి **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్,** నెం.12-25-99 & 100, గ్రౌండ్ ఫ్లోర్, గణేష్ మహల్ ప్రక్కన, కొత్తపేట, గుంటూరు చిరునామాకు **గుంటూరు** వద్ద చెల్లించబడే విధముగా **"కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్"** పేరున పైన తెల్పిన విధముగా బయానా సొమ్ము ధరావత్తు (ఇఎండి) కొరకు షెడ్యూల్డ్ బ్యాంక్ యొక్కడిమాండ్ డ్రాఫ్ట్/పే ఆర్డరకు సీలు వేసిన కవర్ బిడ్డరు **20-04-2022న మ॥12.00గం॥ల వరకు** దిగువ సంతకందారునికి చేరువిధముగా పంపాలి మరియు వేలం/అంతర్గత బిడ్డింగ్ అదే ప్రదేశం వద్ద **21-04-2022న మ॥01.00గం॥లకు** జరుగును. హాజరైన బిడ్డర్లు వారి ప్రతిపాదనలను సవరించి పెంచుకొనవచ్చును.

హామీ గల ఆస్తి యొక్క వేలం / అమ్మకం నిర్ధారణపై సఫలీకృతబిడ్డరు / కొనుగోలుదారు అదేరోజు బిడ్డింగ్ మొత్తం యొక్క **25%** (సదరు ఇఎండి మొత్తం యొక్క **10%** తో సహా) జమచేయాలి. మరియు మిగిలిన **75% 15 రోజులలోపు** చెల్లించాలి. విఫలమైన యెడల బిడ్డరుచే ఇప్పటికే చెల్లించిన పూర్తి మొత్తం బ్యాంక్ వారిచే జప్తుచేయబడును.

నిబంధనలు మరియు షరతులు : (i) అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన"** మరియు అమ్మకం యొక్క నియమనిబంధనల మేరకు మరియు దిగువ పేర్కొన్న నిబంధనలను అనుసరించి ఉంటుంది. అయితే అధీకృత అధికారి నియమనిబంధనలు మార్చుట లేదా వ్యత్యాసం చూపుటకు పూర్తి విచక్షణ హక్కు కలిగి ఉన్నారు. (ii) పై షెడ్యూలులో నిర్దేశించిన హామీ గల ఆస్తుల యొక్క వివరాలు అధీకృత అధికారి యొక్క ఉత్తమ సమాచారం మేరకు తెలుపబడినవి అయితే అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పు, తప్పుగా తెలుపబడుట లేదా తెలుపకపోవుట కొరకు జవాబుదారికాదు. (iii) హామీగల ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు మరియు అమ్మకం అత్యధిక బిడ్డరునకు నిర్ధారించబడును. అయితే అధీకృత అధికారి అత్యధిక బిడ్ లేదా ఏదేని లేదా అన్ని బిడ్డను అంగీకరించుటకు కట్టుబడి ఉండరు మరియు ఏ కారణం చూపకుండానే ఏదైనా బిడ్ అంగీకరించుట లేదా తిరస్కరించుటకు అతని పూర్తి విచక్షణ మేరకు హక్కు కలిగి ఉన్నారు. (iv) బిడ్ సమర్పించు సమయంలో బిడ్డర్లు సరైన డాక్యుమెంట్ల ద్వారా వారి గుర్తింపు యొక్క రుజువు సమర్పించాలి మరియు ప్రతినిధిగా వేలంలో ఒక వేళ వారు పాల్గొంటే అథరైజేషన్/రిజల్యూషన్స్/ పవర్ ఆఫ్ అటార్నీ ప్రిన్సిపల్ వారిచే వ్రాయబడిన ముందలగనవి కూడా సమర్పించాలి. (v) ఎట్టి పరిస్థితులలోను బిడ్డరు బిడ్డు విరమించుకొనుటకు అనుమతించబడరు. (vi) ఒకవేళ బిడ్డు తిరస్కరించబడితే అధీకృత అధికారి ప్రైవేట్ ఒప్పందం ద్వారా ఆస్తుల యొక్క అమ్మకం కొరకు బిడ్డర్లు లేదా ఇతర వ్యక్తులతో సంప్రదింపులు చేయగలరు. (vii) రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీ, పన్నులు మొదలగు వాటితో సహా అన్ని చట్టబద్ద బకాయిలు /ఇతర బకాయిలు కొనుగోలుదారు చెల్లించాలి. (viii) సదరు ఆస్తికి సంబంధించి అన్ని చెల్లింపులు అనగా మున్సిపల్ పన్నులు, నీర్వహణ/సొసైటీ ఛార్జీలు, విద్యుత్ మరియు సీటిఛార్జీలు మరియు ఏదేని ఇతర బకాయిలు లేదా పన్నులు సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు చెల్లించాలి. (ix) సఫలీకృత బిడ్డరు టిడిఎస్ కొరకు అమ్మకపు ధర యొక్క 1% (అమ్మకపు ప్రక్రియల యొక్క మొత్తంలో) చెల్లించాలి మరియు అధీకృత అధికారికి టిడిఎస్ సర్టిఫికెట్ సమర్పించాలి మరియు అధీకృత అధికారిచే ప్రతిపాదన అంగీకరించిన **15 పని రోజులలోపు** లేదా అధీకృత అధికారిచే తగిన విధముగా అటువంటి ఇతర పొడిగింపు సమయంలోపు ఇఎండి సర్దుబాటుతో అమ్మకపు ధర యొక్క పూర్తి మొత్తం (టిడిఎస్ కొరకు 1% మినహాయింపు తరువాత) జమచేయాలి. లేని యెడల బయానా సొమ్ము జప్తు చేయబడును. (x) రిజర్వు ధర కన్నా తక్కువ ఉన్న బిడ్డు పూర్తిగా తిరస్కరించబడును. (xi) ఇఎండి కొరకు అసలు డిమాండ్ డ్రాఫులు/పే ఆర్డర్ లేకుండా సమర్పించిన బిడ్డు పూర్తిగా తిరస్కరించబడును. (xii) **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్** లేదా దీని ఉద్యోగులు అమ్మకం కొరకు ఉంచిన ఆస్తులకు సంబంధించి ఏ వ్యక్తి నుండి అయినా ఏవేని క్లయింట కొరకు బాధ్యులు కారు (xiii) ఏవేని ఇతర రుణభారాలు బ్యాంక్ వారికి తెలియవు. అధీకృత అధికారి లేదా బ్యాంక్ వారు వేలం వేయనున్న ఆస్తులకు సంబంధించి ఏదేని ఛార్జ్, లీన్, రుణభారాలు లేదా ప్రభుత్వం లేదా ఏవ్యక్తికి అయినా ఏవేని ఇతర బకాయిల కొరకు బాధ్యత వహించరు. ఆసక్తిగల బిడ్డరు చట్టబద్ద బకాయిలు, ఆస్తి పన్ను బకాయిలు, విద్యుత్ బకాయిలు మొదలగు వాటితో సహా ఆస్తిపై రుణభారాలకు సంబంధించి వారు స్వయంగా విచారించుకొనగలరు. (xiv) బ్యాంక్ వారికి అంగీకరించిన విధముగా వారు లేదా అందులో భాగానికి అయిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో కలిపి బ్యాంకు యొక్క బకాయిలు అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీలోపు ఏ సమయంలోనైనా రుణగ్రహీతలు/గ్యారంటారు/లు/తనఖాదారు/లుచే/ తరపున చెల్లించిన ఆస్తి యొక్క వేలం/అమ్మకం రద్దుచేయబడును. అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏ సమయంలోనైనా అంగీకార యోగ్యం కాని ఏవేని లేదా అన్ని బిడ్డు అంగీకరించుట లేదా తిరస్కరించు హక్కు లేదా వాయిదా వేయుట/రద్దు చేయుట/సర్దుబాటు చేయుట/నిలిపివేయుటకు లేదా వేలం యొక్క నిబంధనలు మార్చుట చేయగలరు మరియు అతని నిర్ణయమే దీనికి సంబంధించి తుది నిర్ణయంగా ఉండగలదు. (xv) అమ్మకపు సర్టిఫికెటు బిడ్ సమర్పించిన వారి పేరున జారీచేయబడును. (xvi) తదుపరి వివరాల కొరకు **కిశోర్ పెండ్యాల మొబైల్ నెం.9966388682 & ఎన్ రవికుమార్, మొబైల్ నెం: 9515662035** లో ఏదేని పనిరోజున కార్యాలయ వేళలలో సంప్రదించగలరు. (xvii) ఈ వేలం అమ్మకం ప్రచురణ SARFAESI Act క్రింద ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన ఇటీవలి నోటిఫికేషన్ అనుసరించి https://www.kotak.com/en/ bank-auctions.html వద్ద తెలుపుతూ బ్యాంక్ యొక్క అధికారిక వెబ్‌సైట్‌లో కూడా ఉంచబడినది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8(6) క్రింద చట్టబద్ద 15 రోజుల అమ్మకపు ప్రకటన

రుణగ్రహీత/గ్యారంటార్లు/తనఖాదారులకు ఇప్పటికే పంపబడినది మరియు మొదటి వేలం అమ్మకం ప్రకటనకు సంబంధించి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలలో 05-02-2019న ప్రచురించబడినది, తదుపరి రెండవ వేలం అమ్మకం ప్రకటనకు సంబంధించి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలలో 29.05.2019న ప్రచురించబడినది మరియు మూడవ వేలం అమ్మకం ప్రకటనకు సంబంధించి న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ మరియు ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలలో 17-09-2019న ప్రచురించబడినది. దీనిద్వారా, ఇందుమూలముగా పైన పేర్కొనబడిన విధంగా మొత్తంతోపాటు పైన పేర్కొనబడిన విధంగా తేదీ వరకు వడ్డీ మరియు అనుబంధ వ్యయాలను వేలం తేదీలోపు చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. లేని యెడల ఆస్తి వేలం వేయబడును/విక్రయించబడును మరియు మిగులు బకాయిలు ఏవేని ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకోబడును.

ప్రదేశం : గుంటూరు, తేది : 26-03-2022
సం/- అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్